ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కీలక పరిశ్రమల్లో భారత పురోగతి అంతర్జాతీయ వాణిజ్యాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సరికొత్త అవకాశాలను సృష్టిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.

2. పీఎం ముద్రా యోజన ద్వారా చిన్న తరహా పారిశ్రామికవేత్తలు ఎలాంటి హామీ లేకుండా రుణాలు పొందే అవకాశం లభించిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

3. నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో మరణించిన వారి సంఖ్య 1,410కి పెరిగింది. మరో 6 వేల 145 మంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

4. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నిన్న అఫ్గానిస్థాన్‌తో జరిగిన మూడో, చివరి టి20 క్రికెట్ మ్యాచ్‌లో భారత్ 127 పరుగులతో విజయం సాధించింది, 3-0 తేడాతో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది.

**EVE.PM-SEMICON-INDIA**

భారత్ అంతర్జాతీయంగా నమ్మకమైన సెమీకండక్టర్ తయారీ కేంద్ర మని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. న్యూఢిల్లీలోని యశోభూమిలో నిన్న నిర్వహించిన 'సెమికాన్ ఇండియా' 5వ ఎడిషన్‌ను ప్రారంభించిన ఆయన, ప్రపంచ దేశాలు నూతన, విశ్వసనీయ తయారీ కేంద్రాల కోసం చూస్తున్నాయని, ఆ అవసరాలను తీర్చడానికి భారత్ సిద్ధమవుతోందని స్పష్టం చేశారు.

కీలక పరిశ్రమల్లో భారత పురోగతి అంతర్జాతీయ వాణిజ్యాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సరికొత్త అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సరఫరా సవాళ్లకు భారత్ ఒక స్థిరమైన , నమ్మకమైన పరిష్కారంగా నిలుస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

S/B-PM MODI ON SUPPLY CHAIN

**NSD**

**VAISHNAW-SEMICON 2026**

భారతదేశ డిజైన్ సామర్థ్యం - ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సెమికాన్ 2.0 ద్వారా సెమీకండక్టర్ డిజైన్ సంస్థలను ప్రోత్సహించడమే లక్ష్యమని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన సెమికాన్ ఇండియా 2026 విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రంగంలో అవకాశాలు పెరగడంతో పెద్ద కంపెనీలు, స్టార్టప్‌లు ముందుకు వస్తున్నాయన్నారు. ఈ సదస్సులో పాల్గొంటున్న ప్రముఖ యంత్ర తయారీ సంస్థల్లో ఒకటి - 5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడిని ప్రకటించిందని తెలిపారు. అనేక అంతర్జాతీయ సంస్థలు భారత్‌లో తయారీ కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు.

**బైట్ ... ASHWIN-VAISHNAV-ON-INVESTMENT**

**NSD**

**SITHARAMAN MUDRA SCHEME**

పిఎం ముద్రా యోజన లబ్ధిదారులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ న్యూఢిల్లీలో ముఖాముఖి సంభాషించారు. 2015లో ప్రారంభమైన పీఎం ముద్రా యోజన ద్వారా చిన్న తరహా పారిశ్రామికవేత్తలు ఎలాంటి హామీ లేకుండా రుణాలు పొందే అవకాశం లభించిందని తెలిపారు. లబ్ధిదారులు తమ రుణాలను సమయానికి చెల్లించడం ద్వారా అధిక మొత్తంలో రుణాలు పొందగలుగుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. నేడు భారత ఆర్థిక వ్యవస్థలో చిన్న తరహా వ్యాపారాలు అత్యంత కీలకమైన స్థానాన్ని సంపాదించుకుంటున్నాయని, ఈ అవకాశంతో చాలామంది లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 200 మందికి పైగా పీఎం ముద్రా లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**NSD**

**SHIVRAJ-FARMERS PROGRAM**

2014లో నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ఠ, గౌరవం మరింత పెరిగాయని, దేశం 'వికసిత్ భారత్'గా ప్రకాశిస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్‌లో జరిగిన 'ముఖాముఖి' కార్యక్రమంలో రైతులతో మాట్లాడిన ఆయన, ప్రధాని మోదీ జన్మదినంతో పాటు విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినోత్సవం కావడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు. గతంలో తీవ్ర పేదరికంతో ఇబ్బందులు పడ్డ మహిళలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా నేడు 'లఖ్‌పతి దీదీలు'గా మారారని తెలిపారు. దేశంలోని, ముఖ్యంగా తెలంగాణ రైతుల ఆదాయాన్ని మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. రైతులకు పంట నష్టాల నుంచి భద్రత కల్పించేందుకు కేంద్రం 'ఫసల్ భీమా యోజన'ను అమలు చేస్తోందని చౌహాన్ పునరుద్ఘాటించారు.

**NSD**

**HAL AIRCRAFT**

హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఈరోజు బెంగళూరులో భారత వైమానిక దళానికి HTT 40 శిక్షణ విమానాలను అధికారికంగా అందజేయనుంది. దీంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థ 'పవన్ హన్స్ లిమిటెడ్'కు ధ్రువ్ నెక్స్ట్ జనరేషన్ హెలికాప్టర్లను పంపిణీ చేయనుంది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరవుతారు. ఈ రక్షణ విమానాలు, హెలికాప్టర్ల చేరిక దేశీయ సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు విదేశీ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో మరో కీలక ముందడుగని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏరోస్పేస్, రక్షణ రంగాలలో స్వదేశీ రూపకల్పన, అభివృద్ధి, తయారీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపింది.

**NSD**

**ARMY CHIEF - RUSSIA**

మూడు రోజుల రష్యా పర్యటనలో భాగంగా భారత ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ రష్యన్ లాండ్ ఫోర్సెస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా  ఇరు దేశాల సైన్యాల మధ్య మిలిటరీ సహకారాన్ని మరింత పటిష్టం చేయడం, శిక్షణా కార్యక్రమాలను విస్తరించడం, సామర్థ్యాల పెంపుదలపై ప్రధానంగా చర్చించారు. మాస్కోలోని నేషనల్ డిఫెన్స్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, రష్యా రక్షణ శాఖ ఉప మంత్రి  వాసిలీ సెర్గెయేవిచ్ ఓస్మాకోవ్‌తో సహా పలువురు ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. రెండు దేశాల మధ్య దౌత్య, సైనిక సంబంధాలకు ఉన్న ప్రాధాన్యతను ఈ పర్యటన ప్రతిబింబిస్తోందని భారత రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**JAISHANKAR - BHUTAN KING**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న థింపూలో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యెల్ వాంగ్‌చుక్ తో సమావేశమయ్యారు. భారత్, భూటాన్ దేశాల మధ్య ఉన్న మైత్రిని మరింత బలోపేతం చేసేందుకు భూటాన్ రాజు అందించే సూచనలు ఎంతో విలువైనవని డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు.

**NSD**

**NEPAL - DEATH TOLL**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో మరణించిన వారి సంఖ్య 1,410కి పెరిగింది. మరో 6 వేల 145 మంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. బాధితుల కోసం సహాయక, పునరావాస కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని నేపాల్ జాతీయ విపత్తు, నిర్వహణ ప్రాధికార సంస్థ వెల్లడించింది. చిత్వాన్ జిల్లాలో అత్యధిక మరణాలు నమోదు కాగా, నవల్‌పరాసి ఈస్ట్, నవల్‌పరాసి వెస్ట్, నువాకోట్ జిల్లాల్లో ఎక్కువ ప్రాణనష్టం సంభవించింది. ఈ విపత్తు కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటి వరకు 13 వేల  756 మందిని భద్రతా దళాలు రక్షించాయి. మృతదేహాలను గుర్తించడానికి 1,286 డిఎన్ఏ శాంపిళ్లను సేకరించారు. ప్రస్తుతం నిరాశ్రయుల కోసం 27 తాత్కాలిక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**NSD**

**CRICKET-IND VS AFG**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నిన్న అఫ్గానిస్థాన్‌తో జరిగిన మూడో, చివరి టి20 క్రికెట్ మ్యాచ్‌లో భారత్ 127 పరుగులతో విజయం సాధించిచి , 3-0 తేడా తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య చేధనకు దిగిన అఫ్గానిస్థాన్‌ను భారత బౌలర్లు 14.1 ఓవర్లలో కేవలం 94 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత బౌలర్లలో నితీష్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. అక్షర్ పటేల్ 2 వికెట్లు, జస్ప్రీత్ బుమ్రా, యష్ ఠాకూర్ తలో వికెట్ తీశారు. మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు అభిషేక్ శర్మ కేవలం 38 బంతుల్లోనే 108 పరుగులు చేయగా, సంజూ శాంసన్ 50 పరుగులతో రాణించాడు. సెంచరీ చేసిన అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.

**NSD**

**NTA-UGC NET JUNE 2026**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యూజీసీ-నెట్ జూన్ 2026 పరీక్షకు సంబంధించి ఇంగ్లీష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టుల తుది ఆన్సర్ కీలను విడుదల చేసింది. అభ్యర్థులు తమ సబ్జెక్ట్ తుది కీలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చని తెలిపింది. సెప్టెంబర్ 9 - 10 తేదీల్లో దేశ వ్యాప్తంగా 272 నగరాల్లోని 454 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించినట్లు తెలిపింది.

**NSD**

## PM SEMICONDUCTER:

Prime Minister Narendra Modi has positioned India as globally reliable semiconductor manufacturing hub amid weaponization of supply chains. He said, the world is looking for new and trusted manufacturing destinations and the country is steadily preparing itself to meet this need. He highlighted that India's growth in critical industries will strengthen global supply chains and create new opportunities amid evolving supply chain challenges around the globe. The Prime Minister stated this while inaugurating fifth edition of SEMICON India at Yashobhoomi in New Delhi, yesterday.

**[S/B-PM MODI ON SUPPLY CHAIN-37 SECS]**

**SHUKLA MP-II 18.09.2026**

**ARMY CHIEF - RUSSIA**

Chief of Army Staff General Dhiraj Seth visited Russian Land Forces Headquarters as part of his three-day official visit to Russia. The interaction focused on deepening military cooperation and expanding training engagements. They also focused on strengthening capability development between the two Armies. On his arrival, General Dhiraj Seth received a ceremonial Guard of Honour. Later, he paid homage at the Tomb of the Unknown Soldier in Moscow. According to the Ministry of Defence, the chief will be visiting the National Defence Control Centre in Moscow and interact with senior officials of the Russian Ministry of Defence, including Vasily Sergeyevich Osmakov, Deputy Minister of Defence. The engagements will provide an opportunity to exchange perspectives on contemporary military developments and avenues for enhancing defence cooperation. As part of the visit, General Seth will also travel to the Russian city of Saint Petersburg, where he will visit the Mikhailovskaya Military Artillery Academy and interact with its leadership and faculty. The ministry said, the visit reflects the importance attached by both countries to sustained military diplomacy and Army-to-Army engagement.

**SANYUKTA/ANI/0516**

**SHUKLA MP-I 18.09.2026**

**NTA-UGC NET JUNE 2026**

The National Testing Agency (NTA) has released the final answer keys for the UGC-NET June 2026 examination conducted in three subjects - English, Commerce and Sociology. The keys have been made available on the official website https://ugcnet.nta.nic.in/. The examination was held on September 9 and 10, 2026, at 454 centres across 272 cities in the country. The agency had earlier issued a notice on August 16, 2026, regarding the conduct of the test. Candidates who appeared in the examination can now log in to the registration portal using their application number and password to view the final answer keys of their respective subjects. The NTA has advised all candidates to visit the official UGC-NET website regularly for the latest updates related to the examination. For any clarification, candidates may contact the NTA Help Desk through the contact details provided on the website. The release of the final answer keys is a crucial step in the evaluation process of the UGC-NET, which determines eligibility for Assistant Professor positions and Junior Research

Fellowship (JRF) in Indian universities and colleges.

**CB/IANS/0424**

**SHUKLA MP-I 18.09.2026**

**HAL AIRCRAFT**

Hindustan Aeronautics Limited will hand over Light Combat Aircraft, Tejas Final Operational Clearance Twin Seater Trainers and HTT 40 Basic Trainer Aircraft to the Indian Air Force in Bengaluru today. It will also handover Dhruv Next Generation helicopters to Pawan Hans Limited, a public sector undertaking. The Ceremony will be attended by Defence Minister Rajnath Singh and Minister of Civil Aviation Rammohan Naidu. The Defence Ministry said that induction of these platforms is another step towards strengthening the indigenous capabilities and reducing dependence on foreign sources. It added that the government has accorded high priority to promoting indigenous design, development and manufacturing in the aerospace and defence sectors.

**CB/NISHA/AMAN/0530**

**JEETENDRA:MS NP-I 17.09.2026**

**JAISHANKAR - BHUTAN KING**

External Affairs Minister Dr S Jaishankar today called on Bhutan King, Jigme Khesar Namgyel Wangchuck, in Thimphu. In a social media post, Dr Jaishankar said the Bhutan King's guidance to further deepen the unique friendship between India and Bhutan is valuable.

**<><><>SUPARNA/MAIL/0017HRS**

**JEETENDRA:MS NP-I 17.09.2026**

**SHIVRAJ-FARMERS PROGRAM**

Union Minister Shivraj Singh Chouhan said that since Narendra Modi became the Prime Minister in 2014, India's respect across the world has increased even more India is shining as a Viksit Bharat. Addressing Farmers at Face to face program today at Thimmapur in Telangana, he stated that today is not only the birthday of our beloved Prime Minister Narendra Modi, but also Vishwakarma Jayanti and Telangana Liberation Day. He added now, countries around the world are in a situation where they are afraid to even point a finger at India.

Union Minister told that Modi is like a new Vishwakarma who is

building a brand new India. He alos said that before the Modi government was formed, women of the country used to suffer due to poverty. But , women have become "lakhpatis" through self-help groups with initiatives of PM. The Ministers stated that the Modi government has prepared a road map to further increase the income of farmers in the country, especially Telangana farmers. Union government has launched the Fasal Bima Yojana in order to provide insurance facility to farmers.

**<><><>MAHESH SRINIVASA/HYDERABAD/MAIL/2357HRS**

**JEETENDRA:MS NP-I 17.09.2026**

**SITHARAMAN MUDRA SCHEME**

Foreign Minister Nirmala Sitharaman interacted with beneficiaries of the PM MUDRA Yojana in New Delhi today. She said that in 2015, PM MUDRA Yojana enabled small entrepreneurs to access loans without collateral. The Finance Minister said that by repaying their loans on time, beneficiaries have been able to access higher amounts, strengthen their credit profiles and build greater credibility with banks. She further stated that today, small businesses are gaining an increasingly important place in India’s economy, with many people benefiting from this opportunity. More than 200 PM MUDRA beneficiaries joined the interaction from all over the country.

**<><><>SUPARNA/MAIL/0113HRS**

**SHUKLA MP-II 18.09.2026**

**NEPAL - DEATH TOLL**

The death toll from the devastating flash floods in Nepal has climbed to 1,410, while 6,145 people remain missing. Rescue, relief and recovery operations continue across the affected districts. According to the Nepal’s National Disaster Risk Reduction and Management Authority, the highest number of deaths was reported from Chitwan, followed by Nawalparasi East, Nawalparasi West, and Nuwakot. The disaster has also left thousands displaced, with 13,756 people rescued so far. The latest figures showed 1,286 DNA samples had been collected to assist in identifying the deceased and locating missing persons. Meanwhile, 27 holding centres are accommodating displaced people, with 832 in Nuwakot, 817 in Rasuwa and 94 in Dhading.

**SANYUKTA/ANI/0512**

**SHUKLA MP-II 18.09.2026**

**CRICKET-IND VS AFG**

In Men’s Cricket, India completed a 3-0 clean sweep in T20 International series against Afghanistan with a commanding 127-run victory in the third and final match at Arun Jaitley Stadium in Delhi last night. After posting a formidable 221 for seven in the stipulated 20 overs, India bowled Afghanistan out for 94 in 14.1 overs to register their 10th win by a margin of 100 or more runs in men's T20Is. Nitish Kumar Reddy and Ravi Bishnoi scalped three wickets, Axar Patel took two wickets while Jasprit Bumrah and Yash Thakur claimed a wicket each.

The 127-run defeat was Afghanistan's heaviest in the format, while their total of 94 was their lowest against India in T20Is, eclipsing their previous lowest of 111 for eight in Dubai during the 2022 Asia Cup.

After Afghanistan won the toss and opt to Bowl, India got off to a blistering start as Abhishek Sharma took the attack to Afghanistan's bowlers and scored blistering 108 runs in 38 balls while Sanju Samson scored valuable 50 runs. Abhishek Sharma was declared Player of the Series and Player of the Match.

**CB/CRICBUZZ/ANI/0435**